రాగం :

తాళం :

రచన :

సంగీతం :

గానం :

# 144. ఓరుగల్లు ప్రాభవం

ప॥ కాలానికి ఎదురీదిన తెలంగాణ వైభవం

గత చరితకు మకుటం ఇది ఏకశిలా నగరం

ఖండఖండమై పోయిన బహుమండల క్షేత్రము

అఖండముగ ఏలినదిట కాకతీయ క్షాత్రము ॥కాలానికి॥

చ॥1 విద్యాసౌగంధాలను పరిమళించు హర్మ్యాలు

వాడవాడ కొలువుదీరు దైవాలకు మందిరాలు

పృథివి పెదవి తడినవ్వులు మంచినీటి తటాకాలు

తేజరిల్లు భాసురమై రాజధాని ఓరుగల్లు ॥కాలానికి॥

చ॥2 హనుమగిరి, భువనగిరి, రామగిరి, ఇంద్రపురి

శౌర్యానికి పేరుపడిన ఎన్ని ఎన్ని దుర్గాలు

వెన్నరాజు, ప్రోలరాజు, ప్రజాహితులు ప్రభువులు

బడుగు జనుల ముంగిలిలో దింపినారు స్వర్గాలు ॥కాలానికి॥

చ॥3 జైనమైన, శైవమైన, సన్మతాల సమాదరం

శిల్ప చిత్ర లలితకళల సమతుల్యపు భావనం

పతాకమౌ రుద్రమ్మ పరిపాలన ధన్యం

రణతంత్రపు రచనలలో ఆమె చరిత మూర్ధన్యం ॥కాలానికి॥